వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	35.5°c	24.5°c
రంగారెడ్డి	35.0°c	23.0°c
మెదక్	34.1°c	23.8°c
నిజామాబాద్	31.5°c	25.1°c
కరీంనగర్	31.0°c	25.0°c
హైదరాబాద్	30.3°c	25.3°c
ఖమ్మం	30.0°c	25.0°c
వరంగల్	30.0°c	24.0°c
నల్లగొండ	30.0°c	24.2°c
మహబూబ్‌నగర్	28.4°c	22.5°c

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నెం.DRM/Works/BZA/21/2024 తేది :31.07.2024 PUB/0746

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున దిగువ ప్రతి దానికి ఎదురుగా తెలిపిన తేది మరియు 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 1, టెండర్ నెం.: E-07-CENTRAL-2024, **పని పేరు:** DEN/CENTRAL/BZA అధికార పరిధిలో, ADEN/EE సబ్‌డివిజన్‌లో, SSE/WORKS/EE సెక్షన్‌లో ఎల్‌సి గెట్స్ వద్ద తాగు నీరు మరియు టాయిలెట్స్ ఏర్పాటుచేయుట (ఎల్‌సి నెం.326, 328ఎ, 331, 332, 333, 338, 339, 340, 354, 355, 361, 363ఎ, 363బి (13 నెం.) వద్ద టాయిలెట్ మరియు ఎల్‌సి నెం.319ఎ, 322, 323, 326, 327, 328ఎ, 333, 338, 361 (09 నెం.) వద్ద వాటర్) **టెండర్ విలువ:** రూ.14117804, **బయానా:** రూ.220600, **పూర్తి చేయు కాలం:** 09 (తొమ్మిది నెలలు), **ముగింపు తేది:** 16.08.2024

క్ర.సం.: 2, టెండర్ నెం.: E-21-North-BZA-2024, **పని పేరు:** SW 1) విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: CTR(P)- DEN/North/BZA అధికార పరిధిలో, పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై వివిధ ప్రదేశాల వద్ద ప్రస్తుతమున్న PSC స్లీపర్స్‌పై కొత్త 60కెజి ఆర్260 గ్రేడ్ రైల్స్‌తో 13.698Km- 1660 నెం.లు/ Km డెన్సిటీ & TRR(P) యొక్క కొత్త వైడర్ బేస్ పిఎన్‌సి స్లీపర్స్‌పై కొత్త 60Kg R260 గ్రేడ్ రైల్స్‌తో PQRSతో 10.231 Km, SW 2) విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: CRR(P)- DEN/North/BZA అధికార పరిధిలో, పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై వివిధ ప్రదేశాల వద్ద ప్రస్తుతమున్న PSC స్లీపర్స్‌పై కొత్త 60కెజి ఆర్260 గ్రేడ్ రైల్స్‌తో 8.547Km. 3) విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: CSR(P)- DEN/North/BZA అధికార పరిధిలో, పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య UP & DN లైన్లపై వివిధ ప్రదేశాల వద్ద 1660 నెం.లు/ Km డెన్సిటీ యొక్క కొత్త వైడర్ బేస్ పిఎన్‌సి స్లీపర్స్‌తో టిఆర్‌టి ద్వారా 31.263Km. **టెండర్ విలువ:** రూ.57549899, **బయానా:** రూ.437800, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **ముగింపు తేది:** 16.08.2024

క్ర.సం.3 టెండరు నం. **E-14-Bridges-BZA-2024, పని పేరు:** BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: స్పాన్ నం.లో బే నం.1, exg తుప్పుపట్టిన, చిల్లులుపడిన బాటమ్ బూమ్, రిప్లేస్‌మెంట్ మరియు అబుట్‌మెంట్ 1(తుని ఎండ్) పై రోలర్ మరియు రాకర్ బేరింగ్, తుని-GLU స్టేషన్ల మధ్య కి.మీ. 682/18-30 వద్ద 544DN కొరకు టాప్ బూమ్ తనిఖీ ఏర్పాటు చేయుట మరియు SSE/BR/I/ RJY సెక్షన్ యొక్క BVM-AKP స్టేషన్ల మధ్య కి.మీ. 744/17-29 వద్ద 703 UP మరియు బ్రిడ్జ్ నం. 510 UP & DN మరియు 615 UP & DN వద్ద సైడ్ పుట్ ఫాత్ మరియు తనిఖీ ఏర్పాట్లు. **టెండరు విలువ :** రూ. 21624185/-, **బయానా :** రూ. 258100/- **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, **ముగింపు తేది:** 20.08.2024.

క్ర.సం.4 టెండరు నం. **E-15-Bridges-BZA-2024, పని పేరు:** BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: ADEN/BR/N/BZA అధికార పరిధి క్రింద SSE/BR/1/RJY యొక్క Br Nos: 615 UP & DN, 510 UP & DN 470 UP & DN, 460 UP & DN మరియు 452 UP & DN BVM-AKP స్టేషన్స్ మరియు సెక్షనల్ బ్రిడ్జెస్ మధ్య కి.మీ. 744/17-29 వద్ద Br No. 703 UP మరియు TUNI-GLU స్టేషన్ల మధ్య కి.మీ. 682/18-30 వద్ద Br No.544 DN మరియు SSE/Brll/RJY సెక్షన్‌లో 8DN, 102 DN, 248/C & 248/E సెక్షనల్ బ్రిడ్జెస్ మరియు Br No. 248A (రైల్-కం-రోడ్డు (బ్రిడ్జి) యొక్క ఫ్లోర్ సిస్టమ్‌లో క్రాస్ గర్డర్ల యొక్క మెటలైజింగ్. **టెండరు విలువ :** రూ. 25149448/-, **బయానా :** రూ. 275800/- **పూర్తిచేయు కాలం:** 09 నెలలు, **ముగింపు తేది:** 23.8.2024.

క్ర.సం. 5, టెండరు నెం. E-08-Central-2024, పని పేరు: SW-I: BZA డివిజన్: గూడూరు - విజయవాడ (DN) - CTR(P) - 0.867 Tkm, విజయవాడ విశాఖపట్నం (DN) - CTR(P) - 1660 నెం.లు/Km డెన్సిటీ యొక్క కొత్త వైడర్ బేస్ PSC స్లీపర్స్‌పై కొత్త 60 Kg R260 గ్రేడ్ రైల్స్‌తో PQRSతో 3.133 Km & GNT - KCC (UPR DN) - TRR(P) - DEN/Central/BZA అధికార పరిధిలో కొత్త 60 Kg/R260 రైల్స్‌తో PSC6 స్లీపర్స్ 1660 డెన్సిటీపై exg.60 Kg/90UTS రైల్స్ 1.048 Km. SW-II: DEN/Central/అధికార పరిధిలో GDR - BZA & BZA - VSKP సెక్షన్ల మధ్య 25.863 Km మొత్తం పొడవు కొరకు కొత్త 60 Kg/R260 రైల్స్ (LWR)తో PSC6 స్లీపర్స్‌పై Exg.60kg/90 UTS రైల్స్ TRR(P), **టెండరు విలువ :** రూ. 22040229/-, **బయానా :** రూ. 260200/- **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **ముగింపు తేది:** 20.08.2024.

క్ర.సం.6 టెండరు నం. **E-29-East-BZA-2024, పని పేరు:** BZA-ADEN/Bldgs/BZA అధికార పరిధి క్రింద 3 సం॥రాల కాలవ్యవధి కోసం (సంవత్సరంలో 2 సార్లు) SSE/Works/STPM మరియు SSE/W/RYP సెక్షన్స్, SSE/W/WA/BZA క్రింద ఓవర్‌హెడ్ ట్యాంకులు మరియు గ్రౌండ్ లెవెల్ వాటర్ ట్యాంకుల యొక్క క్లీనింగ్. **టెండరు విలువ :** రూ. 2491487/-, **బయానా :** రూ. 49800/- **పూర్తిచేయు కాలం:** 06 (ఆరు నెలలు), **ముగింపు తేది:** 19.8.2024.

క్ర.సం.7 టెండరు నం. **E-30-East-BZA-2024, పని పేరు:** DEN/East/BZA అధికార పరిధి క్రింద 140, 148, 150, 5E 12, 18, 22, 24, 27, 29, 31, 43, 45, 46, 47, 48, 1, 5, 8, 11, 20, 22, 23, 24, 26, 34, 35, 37, 39, 82, 107, 109, 111, 113, 114, 2, 3, 14, 14A, 15, 26, 117, 124, 126, 128, 134, 160 (47-నం.లు) LC నం.ల వద్ద నీటి సౌకర్యాల ఏర్పాటు మరియు 140, 1E, 1, 314A, 12, 18, 22, 24, 27, 29, 31, 43, 45, 46, 47, 48, 82, 113, 114, 2, 8, 10, 11, 14, 15, 117, 160 (27 నం.లు) LC నం.ల కోసం టాయిలెట్ సౌకర్యాల ఏర్పాటు. **టెండరు విలువ :** రూ. 21187479/-, **బయానా :** రూ. 255900/- **పూర్తిచేయు కాలం:** 18 (పద్దెనిమిది నెలలు), **ముగింపు తేది:** 21.8.2024.

కాగోరు టెండరుదార్లు ఏదేని టెండరుకు మార్పులు/ సవరణను గమనించుటకు టెండరు ముగింపు తేదీలోగా వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, విజయవాడ

రానున్న మూడు రోజులు భారీ వర్షాలు!

హైదరాబాద్, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): ఆవర్తనం ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాయంత్రం తర్వాత వానలు పడొచ్చని తెలిపింది. హైదరాబాద్‌లో మాత్రం మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గడిచిన 24 గంటల్లో మహబూబాబాద్‌లోని గంగవరంలో అత్యధికంగా 6.86 సెంటీమీటర్ల వాన పడిందని వెల్లడించింది. ఈ నైరుతి సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రంలో 364 మిల్లీమీటర్ల వర్షం కురువాల్సి ఉండగా 461 మిల్లీమీటర్లు కురిసిందని పేర్కొంది.

7న బీసీల సత్యాగ్రహ దీక్ష

రాజారాంయాదవ్

ఖైరతాబాద్, ఆగస్టు 1 : సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో సర్కారు నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 7న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద బీసీ సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర కులగణన చేపడుతామని, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. ఓ వైపు సామాజిక న్యాయం, రిజర్వేషన్లపై ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం వాటిని తుంగలో తొక్కి రిజర్వేషన్లు అమలు చేయకుండానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0747

దిగువ పనుల కోసం సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1 NIT No: C/E.29/TRD/SC/17/2024-25 **టెండరు నం.:** C/E.29/TRD/SC/17/2024-25 తేది: 31.07.2024. **పని పేరు:** SC డివిజన్‌లో KZJ-BPQ సెక్షన్ పై OHE పారామీటర్ల యొక్క స్టెన్సిలింగ్. **అంచనా వ్యయం:** రూ. 39,75,000/-, **పూర్తిచేయు కాలం:** 60 రోజులు, **ముగింపు తేది:** 27.08.2024న 15:00 గం.లు.

క్ర.సం.2 NIT No: C/E.29/TRD/SC/18/2024-25 **టెండరు నం.:** C/E.29/TRD/SC/18/2024-25 తేది: 31.07.2024. **పని పేరు:** SC డివిజన్‌లో SC-WD సెక్షన్ పై OHE పారామీటర్ల యొక్క స్టెన్సిలింగ్. **అంచనా వ్యయం:** రూ. 23,40,000/-, **పూర్తిచేయు కాలం:** 60 రోజులు, **ముగింపు తేది:** 27.08.2024న 15:00 గం.లు.

క్ర.సం.3 NIT No: C/E.29/TRD/SC/19/2024-25 **టెండరు నం.:** C/E.29/TRD/SC/19/2024-25 తేది: 31.07.2024. **పని పేరు:** SC డివిజన్‌లో KZJ-KI సెక్షన్ (BDCR సెక్షన్ కలుపుకొని) పై OHE పారామీటర్ల యొక్క స్టెన్సిలింగ్. **అంచనా వ్యయం:** రూ. 35,40,000/-, **పూర్తిచేయు కాలం:** 60 రోజులు, **ముగింపు తేది:** 27.08.2024న 15:00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD, సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0748

దిగువ పనుల కోసం సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1 NIT No: C/E.29/TRD/SC/20/2024-25 **టెండరు నం.:** C/E.29/TRD/SC/20/2024-25 తేది: 31.07.2024. **పని పేరు:** 1) RDM: SC డివిజన్‌లోని RDM సరుకు రవాణా డిపో వద్ద సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాల ప్రతిపాదిత పెంపుదలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న OHE ఏర్పాట్లను సవరించే దిశగా కేటాయింపు. 2) SNF: SC డివిజన్‌లోని SNF సరుకు రవాణా డిపో వద్ద సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాల ప్రతిపాదిత పెంపుదలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న OHE ఏర్పాట్లను సవరించే దిశగా కేటాయింపు. **అంచనా వ్యయం:** రూ. 49,45,391.58, **పూర్తిచేయు కాలం:** 90 రోజులు, **ముగింపు తేది:** 28.08.2024న 15:00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD, సికింద్రాబాద్

A0951 **తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా https://www.scr.indianrailways.gov.in దర్శించండి**

గిరిజనులకు కాంగ్రెస్ నమ్మకద్రోహం

- గిరిజనుల సంక్షేమానికి నాడు కేసీఆర్ విశేష కృషి
- సెప్టెంబర్ 9న ఆదివాసీ గిరిజన సింహగర్జన
- ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సత్యవతి రాథోడ్

ఖైరతాబాద్, ఆగస్టు 1: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని గిరిజన యువతను నమ్మించి మోసం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ధ్వజమెత్తారు. గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ భూక్యా సంజీవ్‌నాయక్ అధ్యక్షతన 'గిరిజన రిజర్వేషన్లను కాపాడుకుందాం- కాంగ్రెస్ హామీ మేరకు 12 శాతానికి పెంచాలి' అన్న డిమాండ్‌తో గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేసిందని, నాడు సీఎంగా కేసీఆర్ గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రంలో యువత సందిగ్ధ పరిస్థితిలో ఉన్నదని, ఉద్యోగాలు వస్తాయో, రావోనన్న భయాందోళనలో ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్నదని, ముఖ్యంగా గిరిజన యువత చేస్తున్న పోరాటాల్లో ఒక ఎమ్మెల్సీగా కాకుండా తల్లిగా వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గిరిజన యువత, విద్యార్థుల సమస్యలపై శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానని తెలిపారు. గిరిజనుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని మాజీ ఎంపీ సీతారాంనాయక్ హెచ్చరించారు. జీవో నం.33, 3పై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, వాటిని కాపాడుకోవడానికి, 12 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ పేరుతో ఆదివాసీ, గిరిజన సింహగర్జన నిర్వహించనున్నామని భూక్యా సంజీవ్ నాయక్ వెల్లడించారు. సమావేశంలో న్యాయవాది జోగురాం నాయక్, మొగిలి మల్లయ్య, సైదానాయక్, సమితి నాయకులు రవి రాథోడ్, నర్సింహ, మిత్ర, సుదీర్, సురేశ్, విజయ్, అర్చన, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌పై మాట తప్పిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి...

చేశారు. ఇందుకోసం ఆయా జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్లు, రిజిస్ట్రేషన్, పంచాయతీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.

హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు

క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు కలెక్టరేట్లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

హెచ్ఎండీఏ పరిధిలో ఎల్ ఆర్ఎస్ వివరాలు

జోన్	వచ్చిన దరఖాస్తులు	పరిష్కార దశలో
శంకర్‌పల్లి	73,915	12,193
ఘట్‌కేసర్	1,60,672	14,872
మేడ్చల్	30,850	10,058
శంషాబాద్	81,038	12,902
మొత్తం	3,46,475	50,025

జీహెచ్ఎంసీలో జోన్ల వారీగా..

జోన్	దరఖాస్తులు	పరిష్కార దశలో
ఎల్బీనగర్	39,234	4,333
చార్మినార్	15,283	7,536
ఖైరతాబాద్	5,725	1,264
సికింద్రాబాద్‌ఖు	5,694	3,720
శేరిలింగంపల్లి	18,622	5,377
కూకట్‌పల్లి	22,362	11,230
మొత్తం	1,06,920	33,460

ఏసీబీకి చిక్కిన జూనియర్ అసిస్టెంట్, ధరణి ఆపరేటర్

అమీన్‌పూర్ ఆగస్టు 1: అమీన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ (ఔట్ సోర్సింగ్) చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్.. వారసత్వ పత్రాల ఫార్వర్డ్ విషయంలో బండ్లగూడకు చెందిన వెంకటేశ్ యాదవ్ నుంచి రూ.30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. ఏసీపీ అధికారులు టీఎస్15 ఎఫ్‌బీ5102 నెంబర్ బాలెనో కారు నుంచి లంచం మొత్తాన్ని రికవరీ చేశారు. ఏ-1గా చాకలి అరుణ్‌కుమార్, ఏ-2గా మన్నె సంతోష్‌ను అరెస్ట్ చేసి జడ్జి ఎదుట హాజరు పర్చనున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఏసీబీ సోదాలు

కంది, ఆగస్టు 1: సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. సాయంత్రం ఆరు గంటలకు అధికారులు రిజిస్ట్రేషన్ ఆఫీసును ఆధీనంలోకి తీసుకుని లోపలికి రావడంతో సిబ్బంది లక్షకుపైగా నగదును కిటికీలోంచి బయటపడేశారు. నగదును సీజ్ చేసి విచారణ చేపట్టారు. గురువారం జరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నారు.

అప్పుల బాధతో నేతన్న బలవన్మరణం

రమేశ్ (ఫైల్)

రామడుగు/గంగాధర, ఆగస్టు 1 : కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోలి రామయ్యపల్లికి చెందిన మిట్టపల్లి రమేశ్(45) నిరుపేద నేత కార్మికుడు. చిన్న గదిలో మరమగ్గాన్ని ఏర్పాటు చేసుకొని నేత పని చేస్తున్నాడు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరల పని చేసి కుటుంబాన్ని వెల్లదీయగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి చూపకపోవడంతో సాంచాలు నడువక రూ.10 లక్షల అప్పుల పాలయ్యాడు. దీంతో బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

స్పీకర్‌కు కోర్టు ఆదేశాలు ఇవ్వొచ్చు

- హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరపున వాదనలు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కేసు విచారణ 5కు వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 1(నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన చట్టసభ సభ్యులపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌ను స్పీకర్ విచారణ చేయకుండా కాలయాపన చేస్తుంటే, ఆ వ్యవహారంపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయసమీక్ష చేయవచ్చని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదించారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ బీ విజయసేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదనలు కొనసాగిస్తూ, రాజేంద్రసింగ్ రాణా, కిహోటా హోలా కేసుల్లో సుప్రీంకోర్టు వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం.. స్పీకర్‌కు హైకోర్టు/సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేయవచ్చని చెప్పారు. స్పీకర్ హోదాలో పార్టీ ఫిరాయింపుల వివాదాన్ని పదో షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్ హోదాలో నిర్ణయాలు తీసుకుంటారు కాబట్టి కోర్టులు ఆదేశాలు జారీ చేయవచ్చని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్పీకర్‌కు ఫిర్యాదు అందిన మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నదని, ఇప్పటికే మూడు నెలల గరిష్ఠ గడువు ముగిసినందున మరో నాలుగు వారాలు స్పీకర్ సమయం తీసుకునేలా ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడటమే కాకుండా ఆ పదవిలో కొనసాగుతూనే సికింద్రాబాద్ ఎంపీ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం తీవ్ర విషయంగా పరిగణించాలని కోరారు. ఇలాంటి పరిస్థితులపై కూడా స్పీకర్ స్పందించలేదన్నారు. అసెంబ్లీ రూల్స్ 6, 7 ప్రకారం స్పీకర్ వ్యవహరించడం లేదని చెప్పారు. న్యాయశాఖ తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, కడియం, దానం తరపున మయూర్‌రెడ్డి, శ్రీరఘురాం ఇప్పటికే వాదించారు. తదుపరి విచారణ 5కు వాయిదాపడింది.

మరో రైతు ఆత్మహత్య

దిగుబడి రాక.. అప్పులు తీరక మనస్తాపం • జనగామ జిల్లాలో బలవన్మరణం

కొర్ర ఉమల్ (ఫైల్)

రఘునాథపల్లి, ఆగస్టు 1: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన జనగామ జిల్లాలో గురువారం చోటుచేసుకున్నది. రఘునాథపల్లి మండలం కుసుంబాయి తండాకు చెందిన కొర్ర ఉమల్ (32) తనకున్న రెండెకరాల్లో వ్యవసాయంతోపాటు కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషించుకునేవాడు. దిగుబడి రాక రెండేండ్లలో 8 లక్షల అప్పు అయింది. అప్పు తీర్చే మార్గం లేక మనస్తాపం చెందిన ఆయన ఇంట్లో ఎవరూ లేని సమయంలో జూలై 30న పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే జనగామ ఏరియా దవాఖానకు తరలించగా అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు.

'తహసీల్దార్' ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

బోరును సీజ్ చేయడంతో పంటలు ఎండుతున్నాయని ఆవేదన

గుర్రంపోడు, ఆగస్టు 1: వ్యవసాయ బోరును రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీజ్ చేయడంతో పంటలు ఎండుతున్నాయని ఆవేదన చెందిన రైతు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం చేశాడు. పోలీసులు సకాలంలో దవాఖానకు తరలించి చికిత్స చేయించడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటన గురువారం నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలో జరిగింది. మండలంలోని తెరాటి గూడేనికి చెందిన కసిరెడ్డి చెన్న మల్లారెడ్డి ఇటీవల తన భూమిలో బోరు వేశాడు. ఆయన అన్న రామకృష్ణారెడ్డి.. తన బోరుకు అతి దగ్గరగా బోరు వేశాడని అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది.

నిద్రిస్తున్న వృద్ధురాలిని పీక్కుతిన్న కుక్కలు

మొదటిపేజీ తరువాయి...

చేశాయి. గాయపడిన ఇద్దరిని కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. కుక్కల దాడులపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ఏడాదికోసారి కుక్కలు పట్టినట్టు సోషల్ మీడియాలో ఫొటోలు పెట్టి అధికారులు హడావుడి చేస్తున్నారే తప్ప అరికట్టేదేమీ లేదని మండిపడ్డారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్‌కాలనీ, తైబానగర్, అశోక్‌కాలనీ, ఓల్డ్ కాలనీ, ఇందిరా మార్కెట్ కాలనీల్లో రెండ్రోజుల్లో 30 మందిపై కుక్కలు దాడి చేశాయి. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి రక్షించాలని కోరుతున్నారు. దవాఖానలో చికిత్స చేసుకొని వెళ్లారు.

ర